REGD. NO. A. 18

విడి ప్రతి 0-20 న. పై

శుక్రవారం 24-11-61

# జమీన్‌రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 33 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 47

## గ్రామోద్యోగుల సమస్య

గ్రామోద్యోగుల సమస్య తిరుగా వెలుగులోకి వచ్చింది. డిసెంబరు 15 తేదిలోగా తమకోర్కెలను తీర్చనిపక్షంలో జనవరి 1 తేదినుండి రాష్ట్రంలోని 45,380 మంది గ్రామాధికార్లు, 51,521 మంది గ్రామనౌకర్లు సహాయనిరాకరణం సాగించ గలరని అధ్యక్షుడు శ్రీ కె. వీరభద్రరావు ప్రకటించారు. వారసత్వాన్ని కొనసాగించ వలసిందని; లేనిపక్షంలో తక్కిన ప్రభుత్వోద్యోగులకువలె గ్రామాధికారికి రూ. 80లు, నౌకరుకు రూ. 50 లు వేతనాలు నిర్ణయించవలసిందని గ్రామోద్యోగుల కోర్కె.

ఉన్నితన్ కమిటీ రిపోర్టు కొద్దిరోజులలో ప్రభుత్వానికి సమర్పించబడగల దని; సుప్రీంకోర్టు తీర్పుదృష్ట్యా వారసత్వాన్ని కొనసాగించడం సాధ్యంగాదని ఆకమిటీ అభిప్రాయపడుతున్న దని; గ్రామోద్యోగుల సంఖ్యను తగ్గించి, జీతాలు రెట్టింపుచేయా లని ఆ కమిటీ సూచించవచ్చునని తెలుస్తున్నది.

# ఆంధ్ర కాంగ్రెసువాదుల ఢిల్లీ తీర్థయాత్రలు

## ఢిల్లీమార్పులు శ్రీ సంజీవరెడ్డిగారికే అనుకూలం కావచ్చు

★

### అల్లూరి - సంజీవయ్య మధ్య విభేదాలు విషమిస్తున్నవా?

(మా హైదరాబాదు విలేఖరి)

ఆంధ్ర రాజకీయాలలో కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డిగారు ప్రత్యేక శ్రద్ధ చూపి గత మూడు నాలుగు నెలలుగా ఆంధ్ర వ్యవహారాలలో వారు చేసిన రాజకీయ పావులన్నీ దాదాపు కొండెక్కి-నట్లే అనిపిస్తుంది.

ఇది ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులనిర్ధారణ సందర్భంగా పదహారీసంఘ ప్రతినిధుల మధ్యకుదిరిన రాజీ తత్పరతరూపంలో ద్యోతకమైంది.

అభ్యర్థుల నిర్ణయం విషయంలో అసంతుష్టులైనవారు అందరూ ఇటీవల శ్రీ సంజీవరెడ్డిని సందర్శించి మహజరు పత్రాల కట్టలను సమర్పించుకున్నారు. ఈ మహజరు దస్త్రాలను విప్పదీసి, అపీలు పిటీషనలన్నింటిని పరిశీలించి, కేంద్ర ఎన్నికల సంఘమునకు తగు సూచనలు చేసేందుకు శ్రీ హుమాయూన్ కబీర్ అధ్యక్షులుగా, అఖిలభారత కమిటీ సభ్యులు శ్రీ కృష్ణప్ప, ఖాసిన్ గారలతో సహా



మొత్తం నలుగురితో కూడిన ప్రాథమిక పరిశీలక సంఘాన్ని అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డియే నియమించారు.

ఈ ఉపసంఘంవారికి, అపీలు దరఖాస్తుల పరిశీలనలో తోడ్పడేందుకుగాను ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ పెమ్మరాజు వెంకట్రావుగారు ఢిల్లీకి బయలుదేరారు. ఈ ప్రాథమిక పరిశీలక సంఘంవారు 23 తేది నుంచి ఐదు రోజులు యీ అపీలు దరఖాస్తులను కూలంకషంగా పరిశీలించి కేంద్ర ఎన్నికల సంఘానికి చాలా సులువు చెయ్యబోతున్నారు.

ఈ పరిశీలకసంఘం సిఫారసుల ప్రాముఖ్యతను ఇంతింత అనడానికి వీలులేదు. ప్రతివారిదృష్టి యీ ప్రాథమిక పరిశీలక సంఘం మీదనేవున్నది. ఈ పరిశీలకసంఘం సభ్యులకు వివిధ రాష్ట్రాలలో సన్నిహితులుగావుండే స్నేహితులవద్దనుంచి సిఫారసు పత్రాలతో ఆంధ్ర కాంగ్రెసు దరఖాస్తుదారులు ఢిల్లీకి ప్రయాణాలు కట్టారు.

ఈ తీర్థ ప్రజలో స్వంతప్రమేయంతో అపీలు చేసుకున్న వారుకూడా వున్నారు. వీరి ఒకవిధంగా బహుళ సంఖ్యాకులైనా అయి వుండవచ్చును. వీరుగాక రాష్ట్ర ఎన్నికల సంఘంలో ముఖ్యమంత్రి, తదితరసభ్యులు తెల్పిన అభిప్రాయభేదాలరూపంలో పునఃపరిశీలనకు వచ్చే కాంగ్రెస్ టిక్కెట్ల విషయమై ప్రత్యేకంగా మరో కృషి జరుగుతున్నది. ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారు రైల్వేమంత్రి జగ్జీవన్ రామ్‌మీదను, ధేబర్ మీదను కొండంత ఆశ పెట్టుకున్నారు. ధేబర్, ఇందిరా గాంధీలవద్ద అల్లూరికి యెంతపలుకుబడి, చూరవ

—తరువ 12-వ పేజీలో.

### కేంద్రానికి వదలబడిన గుంటూరు స్థానాలు

#### టిక్కెట్ రాకుండడమే మేలని మద్ది సుదర్శనం? ఒంగోలుకు ఉస్మాన్ అలీఖాన్, తెనాలికి రఘురామయ్య, గుంటూరుకు పాలస్ నిర్ణయం కావచ్చు

(మా హైదరాబాదు విలేఖరి)

ప్రదేశ్ ఎన్నికలసంఘం నెల 17వ తేదిన సమావేశమై మిగిలిపోయిన లోక్‌సభసీట్లకు అభ్యర్థులను నిర్ణయించేవిషయం ఆలోచించారు. రాజమండ్రిసీటుకు దరఖాస్తుచేసిన మాస్టరు పేర్లను కేంద్రానికి సిఫారసుచేశారు. ఈ నియోజకవర్గంలో ప్రస్తుతం సభ్యులుగా వుంటున్న కల్నల్ రాజా మళ్లీ ఎన్నికలజోలికి రాకూడదనుకున్నా, శ్రీ సంజీవరెడ్డిగారే ప్రోత్సహించారనేది బాహాటమైన వార్త. అందువల్ల ఈ నియోజకవర్గంలోవారినే తిరిగి నిలిపినా నిలుపవచ్చును. ఇక బందరు లోక్‌సభసీటు సమస్య పునఃపరిశీలనకు రాలేదు కాబట్టి అందులో మార్పువుండనట్లేతోస్తుంది. చల్లపల్లిరాజాకు స్థానచలనం కలిగించేందుకు శ్రీ సంజీవరెడ్డి అంగీకరించేసూచన కన్పించదు. ఇకపోతే గుడివాడసీటుకు శ్రీ మాగంటి అంకినీడుపేరును సిఫారసుచేశారు. ఇక కృష్ణాజిల్లా రాజకీయాలలో కొద్దివాట్టయినప్రతిష్ఠ దక్కిన వాలు బలరామకృష్ణయ్యగారి అధ్యక్షతాలోనికి ఘటతవాక్యంగా పరిగణించవచ్చును. తెనాలిసీటుకు దరఖాస్తు చేసినవారు మద్దుగాకుండా, పైనెంచినవ్యక్తులు అంధుల ఇంజనీర్లు

శ్రీ కె. యల్. రావు.

శ్రీ రావులాంటి ప్రపంచ ప్రాముఖ్యంగల ఇంజనీరును ఇలా రాజకీయాలరచ్చకు ఈడ్చుకు రావటం మంచిదిగాకపోయినా, ప్రస్తుతం విషమసమస్యగా మారిన నదీజలాల వివాదం దృష్ట్యా వారికి ప్రతిపక్షాలవారు పోటీ పెట్టకుండడమే విజ్ఞతఅనిపించుకుంటుంది. ఇకపోతే గుంటూరు జిల్లాలోని మూడుసీట్లలో ఒక్కదాన్నికూడా ప్రదేశ్ ఎన్నికలసంఘం తేల్చకుండా కొండేసి, మూడేసి పేర్లు సూచించారు. దీన్ని ఆధారంగా తీసుకొని యీజిల్లా పరిస్థితిని క్రొత్తగా ఆలోచించే అవకాశం కేంద్రానికి ఏర్పడింది. ఇటీవల శ్రీ సంజీవరెడ్డి కర్నూలులో ధ్వనించినమాటలనుబట్టిచూస్తే ఆచార్యరంగా నిలబడే తెనాలిసీటును కాంగ్రెసు ఖాళీగావదలి కమ్యూనిస్టు అభ్యర్థికి మద్దతు యిచ్చినా యివ్వవచ్చునని అనిపిస్తుంది.

కాని ఇది పార్టీకన్న పార్టీ బలహీనతగా లేకుండా ప్రచారమయ్యే ప్రమాదంవుంది. కాబట్టి యీ ఆలోచన కేవలం ఒక కాగితపు ఆలోచనగానే వుండిపోవచ్చు.

ఇక అట్టి పరిస్థితిలో తెనాలిసీటుకు రఘురామయ్యను, గుంటూరుకు పాలస్‌ను అభ్యర్థులుగానిర్ణయించి, ఒంగోలు సీటును ఉస్మాన్ ఖాన్

—తరువ 12-వ పేజీలో

శ్రీ రమణవిలాస్ ****** ****** భోజనశాల

ట్రంకురోడ్డు — నెల్లూరు

నూతనపాకములు - క్రొత్త మార్పులతో నిపుణులైన పనివారలచే షడ్రసోపేతముగ భోజనం తయారు చేయబడుచున్నది.

ఒక్కసారి రుచిచూడండి

పెండ్లిండ్లు—విందులు

యేర్పాట్లలో మా ప్రత్యేకత

విలిఫోన్ - 13. —చేజర్ల చెంచురెడ్డి.

# కోటిరూపాయల కావలి కాల్వకు శంకుస్థాపన

## 'ప్రజావిజయం'-డా. గోపాలరెడ్డి; 'ఇది ఎన్నిక వాగ్దానంగాదు అమలులో వెనకడుగులేదు'- సంజీవయ్య, సత్యనారాయణరాజు

## వేలాది రైతాంగంపాల్గొన్న సంగం, కావలి అపూర్వ దృశ్యాలు

91 లక్షల 40 వేల రూపాయల ఖర్చు అంచనాగల కావలి కాల్వకు 19 తేది సంగంవద్ద ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య శంకుస్థాపన గావించారు. ప్రస్తుతం 52 చెరువులక్రింద 21,965 ఎకరాలకు; ఈ పథకం పూర్తి అయినపుడు 1,10,000 ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం లభించగలదు.

ఇది ప్రజావిజయంగా పేర్కొన్నారు డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి. ఇది ఎన్నిక వాగ్దానం కాదని. అమలులో వెనుకడుగు వేయబోమని ఉద్ఘాటిస్తూ, 40 లక్షల అప్పువాగ్దానాన్ని జ్ఞాపకంజేశారు శ్రీ సత్యనారాయణరాజు. ఏ విధంగా నైనా దీనిని పూర్తిగా అమలుజరిపి తీరగలమని శ్రీ సంజీవయ్య నొక్కి చెప్పారు.



శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనుటకు కేంద్రమంత్రి డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి; ముఖ్య మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య; పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు; మాజీ మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారలు 19 తేది ఎక్స్‌ప్రెస్సులో నెల్లూరు విచ్చేశారు. ఛీఫ్ ఇంజనీరు శ్రీ ఏ. ఆర్. వెంకటరామన్ అంతకు ముందే వచ్చి వుండినారు. మంత్రులకు స్టేషనులో శాసనసభ్యులు, అధికార అనధికార శ్రీముఖులు, కావలి రైతు ప్రతినిధులు స్వాగతమిచ్చి, వారిని పూలమాలలతో ముంచారు. ఇంతమంది జనం ఇటీవల నెల్లూరు స్టేషనులో మంత్రుల స్వాగతంలో పాల్గొనలేదేమోననిపించింది.


మంత్రులు స్టేషనునుండి నేరుగా కారులో బుచ్చి చేరి, శ్రీ బెజవాడ రామరెడ్డి గారి 'బ్రేక్‌ఫాస్టు' విందును ఆరగించి, సంగం చేరారు.

వేదోక్తంగా పునాదిరాయి వేసిన తర్వాత ముఖ్యమంత్రి ప్రభృతులు, ఆకాశమంతగా నిర్మింపబడి, రమ్యంగా అలంకరింపబడిన చలువ పందిరి సభాస్థలికి విచ్చేశారు. శ్రీయుతులు తిక్కవరపు రామరెడ్డి, బెజవాడ రామచంద్రారెడ్డి, రేబాల లక్ష్మీనరసారెడ్డి, రేబాల దశరధరామరెడ్డి, వంగల్లు కోదండరామరెడ్డి, నలమోతు చెంచు రామానాయుడు, ఆనం సంజీవరెడ్డి, పొన్నలూరు వీరరాఘవరెడ్డి, పట్ల నేమయ్య ప్రభృతి అనేకమంది మండల ప్రముఖులు; సూపరింటెండింగు ఇంజనీరు శ్రీ బషీర్ అహ్మద్, కలెక్టరు శ్రీ మర్గిల్ పాక్ వగైరా అధికార ముఖ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

కావలి కాల్వ సంఘం తరఫున న్యాయవాది శ్రీ కోట రామమూర్తి మంత్రిత్రయానికి స్వాగత పత్రాన్ని చదివి సమర్పించారు. "శంకుస్థాపన చేయబడబోవుచూపిన పట్టుదలవలనే నిర్మాణాత్మక కృషి ప్రారంభింపబడునట్లొనర్చి వాడిపోయిన యీ తాలూకా ప్రజల ఆశాలతలను పునఃకల్లోలితమై, పుష్పఫల సంభరితమొనర్చి, స్థిరతర కృతజ్ఞతకు పాత్రులు కావలసిందిగా విన్నవించుచున్నాము... ప్రణాళికగా ప్రారంభమునకే యుద్యమింపబడి పూర్తియగుటకు వలయు దోహదమును తాము కల్పింపగలరని ఆశించుచున్నాము" అని ఆ స్వాగత పత్రంలో ఆకాంక్షను వెలిబుచ్చారు.

పిమ్మట పి. డబ్ల్యు. డి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ టి. యస్. యస్. సుబ్బారావు కావలి కాల్వ పథకాన్ని వివరించారు. దాని విశేషములోని ముఖ్యాంశాలు— "పెన్నానదిలోని వెల్లువనీటిని వినియోగించుటకుగాను పెన్నానదికి ఉత్తరభాగమున కావలి కాలువ పథకము నిర్ణయించబడినది. ఈ పథకముక్రింద ప్రథమదశలో కోవూరు, కావలి తాలూకాల

—తరువ 4-వ పేజీలో



# ఇదీ లోకవృత్తం

లోకసంచారి

## ● మెకార్థర్‌వంటివాని చేతిలో కాంగోను ఉంచడానికి ఏర్పాటు జరిగితేతప్ప దానికి మోక్షంలేదు
## ● తటస్థదేశాల బ్లాక్ నిర్మాణానికి నెహ్రూ విముఖతకు కారణం? ఆఫ్రికా నాయకులతెగ పగల ధోరణి_అరబ్బీనేతల మూర్ఖం, సంకుచితత్వం

లుముంబాను రెండవసారి (ఈ పారి రాజకీయ వారసుడే) హత్యచేశాడు. ప్రథమ హత్యకు కారకులెవరైనదీ లోకవిదితము. ఆ హత్యను నేరుగా చేసినవాడు, దగ్గరుండి చేయించినవాడు ఫలానావారని తెలిసినట్లు ఐరాస విచారణ కమిటీ వెల్లడిచేసినదట. ఆ హత్యతూలాన లుముంబా అమరజీవినాడు. ఏకకాంగో నిర్మాణానికి అతడు ప్రతీక (చిహ్నం) వినాడు. దానిని - అట్టి సంస్కరణను - రూపుమాపించిదానికి లుముంబా స్థానాన్ని క్రమించిన గిజెంగా యత్నించి సాఫల్యం పొందినాడు!

అటు కటాంగీయులాన్ని అంతమొందించడానికి ఐరాస సాయంతో కాంగో కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తూ అనేక దుర్వ్యూహాలను ఎదుర్కొంటూ సతమతమైవుండే సమయంలో, గిజెంగా ఉదంతం గోరుచుట్టుపై రోకలి పోటైనది.

కేంద్రప్రభుత్వంలో ఉప ప్రధానిగా వుండినవాడు అకస్మికంగా మాయమైపోయి, రహస్యంగా పునః స్వ - 'రాజ్య' స్థాపన చేసి, స్వతంత్ర పతాక నెగురవేసి కటాంగీయులాందూరి, క్రూరమైన తెగలసాయంతో ఉత్తర కటాంగా నాక్రమించుకోదలచి, కాంగో కేంద్ర ప్రభుత్వపు సైనికదళాలచేత విద్రోహం చేయించి, అందుబడ్డం వచ్చిన ఐరాస (ఇటాలియన్) వైమానికులను పదమూగ్గురిని చిత్రవధ చేయించి, నదిలో పార వేయించినాడు.

ఈ కాంగోలో ఎవరెవరికి విశ్వాసమున్నది? నమ్మించి ద్రోహం చేయడం స్వభావమైపోయినదా కాంగో రాజకీయవేత్తలకు? ఆఫ్రికా విమోచనోద్యమంలో స్వచ్ఛమైన జాతీయ వాదాన్ని ప్రోత్సహించే నాయకులు విశేషంగా ఉద్భవించలేదు. ఉద్భవించిన కొలదిమందిలో ఎవరూ కాంగోకు మార్గం చూపించేవారుగా లేరు. చూపించినా కాంగోలోని నాయకులు వినేటట్లు లేరు.

కాంగో నాయకులందరిలోకి జాతీయవాది లుముంబా ఒక్కడేనని వినికిడి. చిత్తచాంచల్యమువలన అతడు కాంగో రాజకీయాలకు స్థిరమైన రూపాన్ని కూర్చలేకపోయెను; ఇంతలో ఇతరులజోక్యం అపాయకరమైనది. అది మొదలు హత్యాకాండ ఆరంభమైనది. రాజకీయక్షేత్రం పరస్పరం కీచులాటలతో కాంగో రాజకీయ జీవనాన్ని కల్మషభూయిష్టం చేశారు. ఇందుకు లోకోద్ధారకులు ఎంతగా సాయపడినారు! పరిణామం లుముంబా హత్యతో ఆరంభమై పోమస్రెల్లు హత్యతో ముగిసినా? అది ప్రశ్నార్థకం.

వెంటనే రెండవ అధ్యాయం ప్రారంభమైనది. అందులోని ఘట్టం ఈ చిత్రవధ. ఐరాస మరింత గట్టిగా ప్రవర్తిస్తేతప్ప కాంగోకు మోక్షంలేదు.

లోకోద్ధారకులిద్దరు అంగీకరించిన ఒక మిలిటరీ - సివిల్ పరిపాలకుని (జపాన్ సీమను పైకెత్తివేసిన డగ్లస్ మెకార్థర్ వంటివాని) చేతిలో ఐరాస పక్షాన కాంగోను ఉంచడానికి ఏర్పాటు జరిగితేతప్ప ఆ రాజ్యానికి విమోచనం కలిగేట్లు కన్పించదు.

◆ ◆ ◆



ప్రధాని శ్రీ నెహ్రూకు అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీ స్వాగతం.

కాంగోలోనూ, ఇతర ఆఫ్రికా స్వతంత్ర సీమలలో విమోచనంకోరే ప్రాంతాలలోనూ గల నాయకుల ఎడతెగని తెగ తగల ధోరణి వల్లనూ, అరబ్బీ ప్రపంచంలోని నాయకుల మొండితనం-సంకుచిత భావాలవల్లనూ అంతరంగికంగా విముఖులైనందే కాబోలు తటస్థదేశాల బ్లాక్ నిర్మాణానికి నెహ్రూ విముఖుడుగా వున్నారు. ఎంత చెడినా లోకోద్ధారకులే కొంత నయమని ఆయన అభిప్రాయం కాబోలు!

ద. ఆఫ్రికాను ఖండించవలెను; పోర్చుగల్లును లోకం మహా తీవ్రంగా నిరసించి, దండించవలెను; సామ్రాజ్యవాదాన్ని పాశ్చాత్యులు క్రమంగా విసర్జించి తీరవలెను; లోకోద్ధారకులు ఉభయులు సమానంగా అనేక అంశాలపై అభిప్రాయాలు కలిగివున్నారు గనక రాజీకి రావడం అసంభవం కాదు – ఇదీ నెహ్రూ ధోరణి.

స్టాలినిజమును త్యజించే క్రూశ్చేవ్ (ప్రయోగాల విషయంలో దోషి వినప్పటికీ) శాంతికాముక రష్యా స్థిరత్వాన్ని వాంఛించే మితవాద దేశంగా మారింది. (విప్లవతత్వానికి శాశ్వతంగా అది కట్టుబడివున్నప్పటికీ) రష్యా ప్రజలు అమెరికా ప్రజలవలెనే శాంతిని కోరుతున్నారు—ఇదీ నెహ్రూ అభిప్రాయం.

పై అభిప్రాయాన్ని కెన్నడీ సమీక్షించి, క్రూశ్చెవ్ పత్రికకు తమ సందేశాలలో ధ్రువపరచినారు.

—కొరవ 11-వ పేజీలో

# ఎలక్షన్ సన్నాహాలు

★ ★ ★ పరిశీలకుడు ★ ★ ★

* పార్టీల ఎలక్షన్ ప్రచారానికి ఆకాశవాణి
* వివిధరాష్ట్ర కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాల వడపోత
* కాంగ్రెస్ టిక్కెట్లకై వందలాది ఢిల్లీయాత్ర
* మైసూరు కాంగ్రెసు సెలక్షన్‌లో ప్రతిష్టంభన

### ఎన్నికల ప్రచారానికి ఆకాశవాణి

కాంగ్రెసు ప్రజాసోషలిస్టుపార్టీ, కమ్యూనిస్టుపార్టీ, జనసంఘం, స్వతంత్రపార్టీ, సోషలిస్టుపార్టీలకు ఢిల్లీలోని ఆకాశవాణిని; హిందూమహాసభ, రామరాజ్యపరిషత్, రిపబ్లికన్‌పార్టీ, ఝార్ఖండ్ పార్టీ, ముస్లింలీగు, ద్రవిడమున్నేత్రకజగం, పెజంట్సు అండ్ వర్కర్సుపార్టీ, గణతంత్ర పరిషత్, అకాలీదళం, ఫార్వర్డుబ్లాకు పక్షాలకు ఆయా రాష్ట్ర రాజధానులలోని రేడియో ప్రసారకేంద్రాలను ఎన్నికలప్రచారం (దీనిలో పార్టీ ప్రణాళికల వివరణతప్ప వ్యక్తిదూషణ, మతప్రచారం చేయరాదు) చేసుకోడానికి ఎన్నికల కమిషన్ ప్రతిపాదనలు చేసింది. జనవరి 20 తేదినుండి ఫిబ్రవరి 15 తేదిలోగా-24 రోజుల్లో మొత్తం ప్రసారకాలంలో 270 నిముషాలను, ఎన్నికల ప్రచారానికి ఆకాశవాణి ప్రత్యేకించింది. ప్రస్తుతం పార్లమెంటులోను రాష్ట్ర శాసనసభలలోను ఆయాపార్టీలబలము, వచ్చే ఎన్నికలలో అవి పోటీచేసే స్థానాల దామాషానుబట్టి 270 నిముషాలలో ఏ పార్టీకి ఎంతకాలం ఇవ్వవలసినో నిర్ణయిస్తారట.

రాజకీయపార్టీల ఎలక్షన్ ప్రచారాన్ని ఢిల్లీ ఆకాశవాణినుండి రాత్రి 8–45 నుండి 9 గంటలవరకు; రాష్ట్ర రేడియో ప్రసారకేంద్రాలనుండి సా 6 నుండి రాత్రి 8 గంటల మధ్య వినవచ్చు.

—కొరవ 11-వ పేజీలో


తిన్నదంతా విటమినులే!

* * * * * *

| | |
|---|---|
| ఆప్రికాట్లు - | స్పెషల్ బ్రెడ్ - |
| అత్తిపండ్లు - | ద్రాక్షబన్ - |
| చెర్రిఫ్రూట్సు - | జామ్‌కేక్ - |
| పెద్దద్రాక్ష - | బటర్‌బీమ్సు - |
| బాదం - అక్రోట్ - | క్రీమ్‌రోల్సు - |

(Tel : 294)

పూర్ణా బిస్కెట్ ఫ్యాక్టరీ

(షో రూము & రిటైలు సేల్సు)

సుబేదారుపేట ☆ నెల్లూరు



★★★ ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్య, ప్రణాళికోత్సవ ప్రత్యేకానుబంధం ★★★

# పంచాయతీరాజ్యంద్వారా సమాజవికాసం

## ఇంతవరకు మనం గర్వించదగిన విజయాలను సాధించాం

★

## 'చీకటిని ద్వేషించకుండ ఒక జ్యోతిని వెలిగిద్దాం'


శ్రీ పిడతల రంగారెడ్డి
ప్రణాళికాశాఖామాత్యులు


చాలా కాలం క్రిందటిమాట. నా కవి మిత్రుడొకడు తరచు అంటుండేవాడు— 'చీకటిని ద్వేషించకు, ఒక చిన్నదీపం వెలిగించు, ఎంత చిన్నదైనాసరే' అని. అతను చెప్పిన దాంట్లో యదార్థంవుంది. ఇది దూరదృష్టితో కూడినమాట. భారతదేశం దాస్యశృంఖలాల నుండి విముక్తిపొంది, స్వాతంత్ర్యం సాధించిన తర్వాత, ప్రజల దృక్పథంలో యెంతో మార్పు వచ్చింది. చీకటినితిట్టుతూ కూర్చోవటం మానివేసి, ఆత్మపరిశీలన ప్రారంభించారు. సమాజవికాసపథకాలను ప్రణాళికలు ప్రవేశపెట్టాయి. అందులో పరిక్రాంతిగా పంచాయతీరాజ్య పథకం ప్రారంభించబడింది. ఎంత చిన్నదీపమైనా వెలిగించుటయే యీ సమాజవికాస పథకాల వుద్దేశ్యం. ఆంధ్రప్రదేశ్‌లో రెండు సంవత్సరాలలో యీ వుద్యమం తారాస్థాయిని అందుకున్నది. ఈరోజు మనం పంచాయతీరాజ్య ద్వితీయవార్షికోత్సవాలను యెంతో ఘనంగా జరుపుకుంటున్నాము. ఒకప్పుడు ఆవరించిన నిరాశాంధకారాన్ని తరిమివేశాం. ఈరోజు పల్లె ప్రాంతాల్లో ఒక క్రొత్తజీవన చైతన్యం కాన్పిస్తుంది. అనేకదీపాలుకలిసి యిప్పుడొక కాంతివంతమైన సామూహిక సమాజజ్యోతి ప్రజ్వలిస్తూ చక్కనిదృశ్యం గోచరమౌతున్నది.

### ప్రజాస్వామ్యపరమావధి వికేంద్రీకరణ

జాతీయోద్యమ ప్రారంభంనుండీకూడా ప్రజాస్వామ్య వికేంద్రీకరణమంత్రం ప్రస్ఫుటమౌతూనేవుంది. దేశాన్ని సమాఖ్యపద్ధతిన నిర్మించడం మన చిరకాలవాంఛ. పదిలక్షల చదరపుమైళ్ల విస్తీర్ణంగల్గి, వివిధభాషలుగల మహాభారతదేశం కేంద్రీకృతంగా పరిపాలింపబడటం అసాధ్యమైనపని. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో వికేంద్రీకరణ ప్రధానమైన మార్గం. సత్యాగ్రహనాయకుడు ఋషికల్పుడైన గాంధీజీ ఒకసారి యిలా అన్నారు. "స్వతంత్రభారతంలో ప్రతి గ్రామం సర్వసత్తాక ప్రతిపత్తి కల్గివుంటుంది. సర్వాధికారాలుగల పంచాయతీగా వుంటుంది. అందుకోసం ప్రతిగ్రామం సర్వస్వతంత్రతకల్గి, తన వ్యవహారాలు తాను నిర్వహించుకునేస్థితికి చేరుకోవాలి. అయితే యిరుగుపొరుగువారు స్వేచ్ఛగా అందించే సహాయం స్వీకరించరాదని దీని అర్థంకాదు" అని అన్నారాయన. గ్రామీణ రిపబ్లిక్ ఆశయాన్ని వివరిస్తూ ఆయన యింకా యిలా అన్నారు. "అసంఖ్యాక గ్రామాలతో కూడిన యీ వ్యవస్థ ఒక వలయంలా ఎక్కడూ విస్తృతమవుతూనేవుంటుంది. ఆ వ్యవస్థలో— జీవితం, పునాది బలంగాలేని ఉన్నత శిఖరంగావుండదు. తీరంలేని సముద్రంలా జీవితం అనంతంగా వుంటుంది. జీవితవలయానికి వ్యక్తి కేంద్రంగావుంటాడు. ఆ వ్యక్తి గ్రామం కోసం సర్వత్యాగం చేయడానికి సిద్ధంగా వుంటాడు. అలాగే గ్రామం మిగిలిన గ్రామీణ వ్యవస్థకోసం త్యాగంచేయడానికి సిద్ధంగా వుంటుంది. వ్యక్తులెప్పుడు అహంకారాది దుర్గుణ దూషితులుగా వుండరు. పరమశాంతి స్వభావులవుతారు. అట్టి సద్గుణవంతులైన కోట్లాది వ్యక్తుల పరిపూర్ణ వికాసంతో జీవితం ఏకచైతన్య సూత్రబద్ధమై రాణిస్తుంది."



దూరదృష్టిలేకుంటే ప్రజలు పతనమౌతారని యెమర్సన్ అన్నాడు. 'దూరదృష్టి వుంటేనే ప్రజలు జీవిస్తారని' మనం అనుకోవచ్చు. గాంధీ, రాజన్‌బాబు, పండిత నెహ్రూ ప్రభృతులు గొప్ప దూరదృష్టిగల వ్యక్తులు. వారికి ప్రజల స్వయంపాలనలో ప్రగాఢమైన విశ్వాసంవుంది. వీరు యితర నాయకులతోకలిసి స్వయం ప్రభుత్వంద్వారా ప్రజలలో సామూహిక చైతన్యాన్ని ఉద్దీపింపచేయవలసిన ఆవశ్యకతనుగురించి ఎప్పుడూ ప్రబోధం చేస్తూనేవున్నారు. పరిపాలనా వ్యవస్థ దేశంలో గడ్డకట్టుకుపోయిన జడపదార్థంకాదని, నిత్యచైతన్యవిలసితమైన జీవశక్తిగా దానిని పరిగణించాలని వారు ప్రబోధించారు. స్వాతంత్ర్యంయొక్క నిజమైన అర్థమేదో, దాని సాధనకే వారు ఉద్యమరూపంలో తపోదీక్ష వహించారు.

రాజ్యాంగంలో నిర్దేశించిన సూత్రాల ముఖ్యోద్దేశ్యం గ్రామ పంచాయతీల నిర్మాణమే. రాజ్యాంగంలోని 40 వ సూత్రం రాష్ట్రప్రభుత్వాలపై ఒక బాధ్యతను ఉంచింది. స్వయం ప్రభుత్వాన్ని నిర్వహించే యూనిట్లుగా గ్రామాలనుపునర్వ్యవస్థీకరించి, అవసరమైన అధికారాలను దత్తంచేసే చర్యలను తీసుకునేబాధ్యత రాష్ట్రప్రభుత్వాలపై ఉన్నది. స్వంత భుజబలంతో పనిచేసే రాజరికాలు అంతరించాయి. ధనవంతుల, నిరంకుశుల రాజ్యాలు పోయాయి. ప్రజలకొరకు ప్రజలచే నిర్వహించే ప్రజాప్రభుత్వాలు ఏర్పడ్డవి. సమాజవికాసం, పంచాయతీరాజ్యం ద్వారా సమాజవికాసం అనే నినాదం 'స్వాతంత్ర్యమే నా జన్మహక్కు' అనే నినాదంతో సమానస్థాయి కలిగిందని నా అభిప్రాయం.

### సామూహిక చైతన్యం

సమాజవికాసమనేది క్రొత్తగాకనుగొన్నది కాదు. నాగరికత ప్రారంభంనుండి ప్రతిదేశంలో యేదో ఒక రూపంలో యిది కన్పిస్తుంది. ప్రపంచంలోని ప్రజలందరి జీవితంలో సామూహిక జీవితం సహకారతత్వం కన్పిస్తుంది. నవీన ప్రజాస్వామ్య పురోభివృద్ధి పథకంలో మన సామూహిక వికాస పథకం కొంతప్రత్యేకతను సంపాదించింది. జాతిపిత

—కొరవ 4-వ పేజీలో



తుంగభద్ర ప్రాజెక్టు సుందర దృశ్యం



# అభ్యుదయ పథంలో ఆంధ్రప్రదేశ్

## ప్రజల జీవితంలో మార్పు రావడం ప్రధానం అసలు - వారిదృక్పథంలోనే మార్పురావాలి.

### ఇది సాధించడానికి మనం సాగించే మహోద్యమమే

**** పంచవర్ష ప్రణాళికలు ****

అదనంగా లభించిన సౌకర్యాలను కృతజ్ఞతతో ప్రజలు స్వీకరించారు. ఫలితాల రుచి తెలిసిన తర్వాత పరవళ్ళు తొక్కుతూ ముందుకుదూకారు. ఉత్సాహంతో ఉరికారు. జాతీయ నిర్మాణ కార్యక్రమంలో నేడు వారిదే ముఖ్యపాత్ర.

పంచాయతీరాజ్య వ్యవస్థతో మనరాష్ట్రం భారతదేశ చరిత్రలో నూతనాధ్యాయం ప్రారంభించింది. ఒక కొత్త సంప్రదాయం సృష్టించింది.

దేశమంతటిలో మనమే ప్రథమంగా అడ్‌హాక్ పంచాయతీ సమితులు ఏర్పాటుచేశాం. తరువాత చట్టరీత్యా పంచాయతీ సమితులు - జిల్లాపరిషత్తులు ఏర్పడ్డాయి.

పంచాయతీరాజ్యం మన రాష్ట్రంలో నిరాటంకంగా పురోగమిస్తోంది, ప్రజాప్రతినిధులు పూర్తిగా ఋజువుచేశారు—

చేతికందిన అధికారం నిగ్రహంతో చెలాయించడంలోనే కాక బరువైన బాధ్యతలు గూడా నిర్వహించడానికి తాము సమర్థులమని.

ప్రజలు సంతృప్తిపడ్డారు — తామే పాలకులమని

జాగ్రత్తగా ప్రణాళిక వేసుకున్నాం.
ప్రజల హృదయపూర్వక ఆదరణ లభించింది.
శ్రద్ధగా అమలుపరచుకున్నాం.

## అందుకే ఆంధ్రప్రదేశ్‌కు అగ్రస్థానం దక్కింది.

